# ‘స్మార్ట్’గా వరంగల్, కరీంనగర్..

- ఈ నగరాలకు స్మార్ట్ సిటీస్ పథకం కింద ఇప్పటివరకు రూ.392 కోట్లు విడుదల
- రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేస్తే కేంద్రం నుంచి తదుపరి నిధులు
- తెలంగాణలో అమృత్ కింద 12 పట్టణాలకు రూ.833.36 కోట్లు విడుదల
- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో స్మార్ట్ సిటీస్ పథకంలో భాగంగా వరంగల్, కరీంనగర్ నగరాలను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ పథకం కింద వరంగల్‌కు రూ.500 కోట్లు, కరీంనగర్‌కు కూడా రూ.500 కోట్లు కేటాయించామని, ఇందులో ఇప్పటి వరకు రూ.392 కోట్లు విడుదల చేశామని వివరించారు. ఈ మేరకు ఆదివారం కిషన్‌రెడ్డి విడుదల చేసిన ఓ ప్రకటనలో.. రాష్ట్రంలో అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. స్మార్ట్ సిటీస్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాలతో శరవేగంగా తెలంగాణలోని పట్టణాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. స్మార్ట్ సిటీస్ మిషన్ పథకం కింద 50:50 నిష్పత్తిలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు వీటికి ప్రత్యేక నిధులను కేటాయించాల్సి ఉంటుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తదుపరి విడత నిధులను విడుదల చేయాలంటే, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటా నిధులను

మిగతా 2వ పేజీలో ▶

“స్మార్ట్ సిటీ పథకం కింద వరంగల్‌కు రూ.500 కోట్లు, కరీంనగర్‌కు కూడా రూ.500 కోట్లు కేటాయించాం. ఇందులో ఇప్పటి వరకు రూ.392 కోట్లు విడుదల చేశాం.

-కిషన్‌రెడ్డి, కేంద్రమంత్రి



“రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. హైదరాబాద్, వరంగల్‌తో పాటు ఇతర మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి.

-కేటీఆర్, రాష్ట్ర మంత్రి



# పట్టణాభివృద్ధికి నిధులివ్వండి: కేటీఆర్

- తెలంగాణకు అండగా కేంద్రం నిలబడాలి.. చివరి బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యతనివ్వండి
- కేంద్రానికి మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, వరంగల్‌తోపాటు ఇతర మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు లేదా ప్యాకేజీ ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలని ఆదివారం ఒక ప్రకటనలో కేంద్రాన్ని కోరారు. పట్టణాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను గుర్తుచేశారు. టీఎస్ బీ పాస్, మున్సిపాలిటీల సంఖ్య పెంపు, పచ్చదనం పెంపునకు 10% బడ్జెట్ కేటాయింపు వంటి అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఎస్ఎన్‌డీపీ, ఎస్ఆర్‌డీపీ వంటి ప్రాజెక్టులను గుర్తుచేశారు. మెర్సర్ క్వాలిటీ ఇండెక్స్‌లో వరుసగా ఆరోసారి హైదరాబాద్ అత్యుత్తమ నగరంగా నిలిచిందని, వరల్డ్ గ్రీన్‌సిటీ అవార్డు లభించిందన్నారు. దేశ గౌరవ, ప్రతిష్టలను

మిగతా 2వ పేజీలో ▶

కేంద్రం వాటా నిండు సున్నా: మంత్రి కేటీఆర్ -2లో

# స్మార్ట్ సిటీలకు రాష్ట్ర వాటా ఏదీ?

- మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వని కేసీఆర్ సర్కారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని పట్టణాల పునరుజ్జీవనానికి మోదీ ప్రభుత్వం కృషిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు పేదల సొంత ఇల్లు కల నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తున్నా కేసీఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల సాకారం దాల్చడం లేదని ఆరోపించారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేసిన నిధుల వివరాలను ఆదివారం ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. "స్మార్ట్ సిటీస్ మిషన్ కార్యక్రమంలో వరంగల్, కరీంనగర్ నగరాలకు ఎంపిక చేశాం. వరంగల్‌కు రూ.500 కోట్లు, కరీంనగర్‌కు రూ.500 కోట్లు కేటాయించాం. ఒక్కో నగరానికి రూ.196 కోట్ల చొప్పున మొత్తం రూ.392 కోట్లను 2020-21 నాటికే విడుదల చేశాం. అందుకు సమానమైన మ్యాచింగ్ గ్రాంట్‌ను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విడుదల చేయలేదు. వరంగల్‌కు రూ.50 కోట్లు, కరీంనగర్‌కు రూ.186 కోట్లు మొత్తంగా రూ.236 కోట్లను మాత్రమే విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు ఇస్తే మిగిలిన నిధులను కూడా విడుదల చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉంది" అని వివరించారు. అమృత్ పథకంలో భాగంగా 12 పట్టణాలకు రూ. 833.36 కోట్లను విడుదల చేసినట్టు పేర్కొన్నారు. అమృత్ 2.0 పథకం కింద 143 పట్టణాల్లో రూ. 2,780 కోట్లతో మురుగునీటి నిర్వహణ, శుభ్రమైన తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రాజెక్టుల డీపీఆర్‌లు అందించటానికి ఇప్పటికే రూ.100 కోట్ల నిధులను విడుదల చేశామని తెలిపారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో వేగం ఏది?

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం ఇచ్చిన నిధులను కిషన్‌రెడ్డి వివరించారు. మొత్తం రూ. 4,465.81 కోట్లను కేటాయించగా, ఇప్పటి వరకు రూ.3,128.14 కోట్లు విడుదలయ్యాయి. 2,49,465 ఇళ్లను మంజూరు చేయగా, 2,39,422 ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయి. వాటిలో 2,15,443 ఇళ్ల పనులు పూర్తయ్యాయంటూ నివేదికలు వచ్చాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనుల నివేదికల లెక్కలకు, వాస్తవిక లెక్కలకు పొంతన లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అలస్యంతో ప్రజలు సొంతింటి కలకు దూరమవుతున్నారని విమర్శించారు. సొంతంగా ఇంటిని నిర్మించుకోవాలనుకునే వారికి గతంలో రూ.5లక్షలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు రూ.3 లక్షలే ఇస్తామని చెబుతోందని ఆరోపించారు.

# పట్టణాల అభివృద్ధి

## ప్రత్యేక ప్యాకేజీ అయినా ప్రకటించండి..కేంద్ర బడ్జె

- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కేటీఆర్ లేఖ



హైదరాబాద్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి నిధులివ్వాలని, తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నానికి తోడ్పాటునందించాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం వచ్చే కేంద్ర బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలన్నారు. ప్రత్యేక నిధులైనా ఇవ్వాలని, లేదంటే హైదరాబాద్, వరంగల్ లాంటి పట్టణాలకు ప్రత్యేక ప్యాకేజీ అయినా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణపై వివక్షతో కేంద్రంలోని బీజేపీ సర్కారు అదనంగా ఒక్కరూపాయి కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కేంద్రం సహకరించకపోయినా తాము అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో చేపట్టిన కార్యక్రమాల ద్వారా పట్టణాలన్నీ సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయని, కేంద్రం ఇస్తున్న అవార్డులు, రివార్డులే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా హైదరాబాద్‌లో చేపట్టిన స్కైవాక్, ఫ్లైఓవర్లు, జంక్షన్‌ల అభివృద్ధి మొదటి దశ పూర్తయిందని, ఈ భారీ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ బాండ్లు, రుణాల రూపాల్లో డబ్బులను సమకూర్చుకుంటోందని తెలిపారు. కానీ, ఎస్ఆర్‌డీపీకి కేంద్రం నుంచి ఇప్పటి వరకు ప్రత్యేకంగా ఒక్క రూపాయి కూడా అందలేదని, రెండో దశకైనా భారీగా నిధులు ఇవ్వాలని కోరారు.

## ఈ బడ్జెట్‌లోనైనా పరిశీలించండి..

మురుగునీటిని సంపూర్ణంగా శుద్ధి చేయాలన్న ప్రణాళికలో భాగంగా రూ.4961 కోట్ల అంచనా వ్యయంతో 1591 ఎంఎల్‌డీ సామర్థ్యంతో 41 ఎస్‌టీపీల నిర్మాణం, 2232 కిలోమీటర్ల మేర భారీ మురుగునీటి సరాఫరా నెట్‌వర్క్‌ను తమ ప్రభుత్వం రూ.3722 కోట్లతో నిర్మిస్తుందని పేర్కొన్నారు. ఈ రెండు ప్రాజెక్టులకు అవసరయ్యే రూ.8684 కోట్ల వ్యయంలో కనీసం మూడో వంతు (రూ.2894కోట్లు) స్వచ్ఛభారత్ మిషన్

లక్ష్యానికి అనుగుణంగా కేంద్రం భరిం
వార్షిక ప్రణాళికలో భాగంగా హైదరా
లను అరికట్టేందుకు చేపట్టిన స్ట్రాటజిక్
మెంట్ కోసం గతంలో కోరిన రూ.2
అంశంపై ఈ బడ్జెట్‌లోనైనా పరిశీలిం
రంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెర
రూ.400 కోట్ల మేర స్వచ్ఛ్ భారత్ వి
బడ్జెట్‌లో కేటాయించాన్నారు. మూసీ

## దేశ ఆర్థిక ప్రగతికి చోద

తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక ప్ర
పన్నుల రూపంలో దేశ ఆర్థిక
ఉందని మంత్రి కేటీఆర్ తెలి
రాష్ట్రానికి మరింత మద్దతున
మరింత వేగవంతమవుతుంద
ముందుండే రాష్ట్రాలను
ప్రభుత్వం తన సమాఖ్య స్ఫూర్తి
న్నారు. రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి
కేంద్రం త్వరలో ప్రవేశపెట్టనున్న
కోట్లు కేటాయించాలని కేటీఆర్ కో
హైదరాబాద్ మెట్రో రైలుకు అనుస
ర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో ప్రాజెక్టును
రూ.6,250 కోట్లతో 31 కిలోమీటర్ల